31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 06 మే 2026 పేజీలు : 8

## రాష్ట్రంలో ప్రజా వంచన పాలన సాగుతుంది

- ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 : రాష్ట్రంలో ప్రజా వంచన పాలన సాగుతుందని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్ రావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మద్దతు ధర రాకపోవడంతో పాటు కనీసం ధాన్యం కొనుగోలు 2లో

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం




- వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
- కేంద్రాల్లో సమస్యలను ఉన్నతాధికారాలను దృష్టికి వెంటనే తీసుకురావాలి
- అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 : ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కేంద్రాల్లో సమస్యలను ఉన్నతాధికారాలను దృష్టికి వెంటనే తీసుకురావాలని అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం యాసంగి (రబీ) 2025-26 వరిధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రైతులు ప్రభుత్వంపై సీఎం ఎ. రేవంత్ రెడ్డి పై నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకం నిలబడితే బాధ్యత సంబంధిత అధికారులు అందరిపై ఉందని, అందుకు అనుగుణంగా రైస్ మిల్లర్లు, సొసైటీ సీఈవోలు, ప్యాక్స్ చైర్మన్లు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అందరు సమన్వయంతో సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి యాసంగి (రబీ) 2025 - 26 విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. జగిత్యాల జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోడౌన్లలో స్టాక్ ఉన్నదని ఆ విషయం గమనించి సంబంధిత అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సీజన్ కొనుగోలు పూర్తి చేయాలన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని పలు సూచనలు అందించారు. సంబంధిత అధికారులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోళ్ల లో సమస్యలుంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలే కానీ రైతులను మిల్లుల వద్దకు పంపవద్దన్నారు. మిల్లుల వద్ద సమస్యలు ఉంటే అధికారులు మిల్లర్లతో చర్చించి సమస్యను పరిష్కరించాలన్నారు. యాసంగి రబీ 2025 - 26 సీజన్ కు జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున ప్యాడి వచ్చిందని అందరం కలిసి సమన్వయంతో సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సీఈవోలు చర్యలు తీసుకోవాలని వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాల న్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నందున హమాలీల కొరత ఉందని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవా లన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల వల్ల కొన్ని అడ్డంకులు ఉన్న కానీ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్ తొందరగా చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశానికి వచ్చిన మిల్లర్స్, రైతు నాయకులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాల అందరి సమస్యలు జిల్లా మంత్రిగా తనకు తెలుసు అని, నిత్యం జిల్లాలో అందుబాటులో ఉంటూ ఈ సీజన్ కొనుగోలు పూర్తి అయ్యేవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మొక్క జొన్న రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల ఆర్థిక భారం భరిస్తుందన్నారు. రైతులకు అండగా సీఎం ఎ.రేవంత్ రెడ్డి ఉంటారని తెలిపారు. నిబంధనల వె రకు ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు పనిచేసి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుల వద్దకు ధాన్యం వెనువెంటనే తరలించాలని అన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు, ఉన్నత అధికారులకు తెలియజేయాలని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు స్పందించాలన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సర సమస్యలను అనుభవంగా తీసుకుని ఈ సంవత్సరం విజయవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెహికల్ ట్రాకింగ్ మరియు ఇతర నూతన నిబంధనల వల్ల ఈ సంవత్సరం కొనుగోళ్లు కాస్త ఆలస్యం అయిందన్నారు. అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం మిల్లులకు తరలించాలన్నారు. కేటాయించిన అధికారులు నిత్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దాదాపు 440 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయి ఐకెపి,పిఎసిఎస్, డిసిఎంఎస్ ,మెప్మా ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ధాన్యం కొనుగోళ్లలో 2లో

### పెద్ద హనుమాన్ జయంతి

## ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 : కొండగట్టు శ్రీ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈ నెల 10నుండి 12వరకు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తో కలిసి ఒకీకళాశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లా డుతూ ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు అందించారు. తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాల న్నారు. ముఖ్యంగా పాదయాత్ర చేస్తూ వచ్చే భక్తులకు మరియు కోనేరు పరిసర ప్రాంతాల్లో ఆలయం లోపలపరిశుభ్రత ,షెడ్ నెట్లు,చలవ పందిర్లు, త్రాగునీరు,మరుగుదొడ్లు 2లో

### ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలపై..

## రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ

- తమకు అనుకూలంగా మలుచుకుంటున్న ప్రధాన రాజకీయ పక్షాలు



(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)

ఇటీవల వెల్లడైన పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాల విషయంలో.. స్థానిక రాజకీయ వర్గాల్లోనూ జోరుగా ఊహాగానాలు చర్చలు రసవత్తరంగా సాగుతున్నాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం,పుదుచ్చేరిలో బిజెపి జయకే తనం ఎగురవేయడంతో.. స్థానిక బిజెపి నేతలు సంబరాలు జరుపు కున్నారు.అలాగే కేరళలో యుడిఎఫ్ గెలవడంతో కాంగ్రెస్ నేతలు కూడా సంబరాలు చేసుకుంటున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీ విజయం సాధించడంతో.. కొత్త పార్టీల్లోనూ ఆశలు రేకెత్తుతున్నాయి. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండున్నర ఏళ్ల సమయం ఉంది.

**బీజేపీలో విభేదాలు చల్లారేనా?**

గత పది ఏళ్ల కిందటి కంటే బిజెపి తెలంగాణలో ఓ మోస్తరుగా బలపడింది.ఓటు బ్యాంకును పెంచు కుంది.అయితే ఆ పార్టీలో రాష్ట్రస్థాయి నేతల మధ్య విభేదాలు భగ్గుమంటు న్నాయి.కేంద్ర మంత్రి బండి సంజయ్ ఒక వర్గంగా ఉండగా.. ఎంపీ అరవింద్,రఘునందన్ రావు,ఈటెల రాజేందర్ 2లో

## ఉపాధి కూలీలు జాగ్రత్త చర్యలు పాటించాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మే 5 :** ప్రస్తుత ఎండలకు ఉపాధి కూలీలు తప్పక జాగ్రత్త చర్యలు పాటించాలని సర్పంచ్ కదారి రాజేష్ అన్నారు. మంగళవారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరిగే పనులను పరిశీలించి ప్రస్తుత ఎండలకు వడదెబ్బ రాకుండా కూలీలు తగిన జాగ్రత్త చర్యలు పాటించాలాని సూచించారు. ఈ మేరకు ఎండ తీవ్రంగా ఉండడంతో గ్రామపంచాయతీ నుంచి కనీస సదుపాయాలు అయిన త్రాగు నీరు,ఓఆర్ఎస్ పాకెట్లు,మజ్జిగ ను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి రాజశేఖర్,కరోబార్ కృష్ణ,మెట్‌లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మానేర్ సిఎన్‌సి లేజర్ హబ్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 5 :** కరీంనగర్ పట్టణం బొమ్మకల్ ( ఆటోనగర్లో ) నూతనంగా ఏర్పాటు చేసిన మానేర్ సిఎన్ సి లేజర్ హబ్ ను మంగళవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు , బిజెపి మైనార్టీ మోర్చా నేతలు ఎండి ముజీబ్, మానేర్ సిఎన్ సి లేజర్ హబ్ నిర్వాహకులు మహమ్మద్ బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల విగ్రహాలకు ధాన్యాధివాసం పూజ



**చురకలు విలేఖరి వీణవంక మే 05 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు, గొల్లపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి సమేత నాభిశిల(బొడ్రాయి), శ్రీపోచమ్మ తల్లి, నవగ్రహ, నాగదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మంగళవారం వైభవంగా వేద పండితుల మంత్రోత్సవాల మంత్రోత్సవాల నడుమ వాస్తు వాలి పూజ,నిత్య పూజ మూల మంత్రము ధాన్యాదివాసం,శ్రీ మహాలక్ష్మీ నారాయణ నవగ్రహ,పూర్ణాహుతి,గ్రామ బలి నివేదన,పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు, పెద్ది మల్లారెడ్డి,పొదిల రమేష్,జక్కు నారాయణ, ఆది రెడ్డి,గడ్డం కుమార స్వామి, బొంగోని రాజయ్య,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సింగిల్ విండో అధ్యక్షునిగా మళ్లీ “ఎడవెల్లి”

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 5 :** హుజురాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో -పి ఎ సి ఎస్) అధ్యక్షునిగా తాజా మాజీ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. సింగిల్విండోల పదవీకాలం ముగిసినందున హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి పాత పాలకవర్గాలనే కొనసాగించాలని నిర్ణయించిన ప్రకారం కొండల్ రెడ్డి తో పాటు డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు కలగకుండా పాత పాలకవర్గాలను కొనసాగించడం హర్షనీయమని అన్నారు. రైతులకు ధాన్యం విక్రయాల్లో, అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్లో విత్తనాలు ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు తీసుకుంటామని, అలాగే బకాయిలు చెల్లించిన రైతులకు తిరిగి రుణాలు ఇస్తామని తెలిపారు. సంఘ సభ్యులు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలపై.. రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ

**మొదటి పేజీ తరువాయి...**మరో వర్గంగా ఉన్నట్టు ప్రచారం ఉంది. మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా.. బిజెపి అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి రేసులో ఉంటాడనే ప్రచారం ఉంది. అయితే మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు.. ప్రాధాన్యత దక్కకుండా.. బండి సంజయ్ వర్గం ఎప్పటికప్పుడు అడ్డుపడుతున్నట్టు ప్రచారం ఉంది. బి ఆర్ ఎస్ నుండి బీజేపీ లోకి వచ్చిన ఈటలకు బీజేపీ రాబోయే కాలంలో ప్రాధాన్యత ఇస్తుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలోనే నిలిచింది.

**కాంగ్రెస్లో ధీమా**

కేరళలో యుడిఎఫ్ విజయం సాధించిన అనంతరం కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్రంలో మరోసారి అధికారం పై ధీమాగా ఉన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో చేసిన ప్రచారం విజయానికి ఉపయోగపడిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే కాషాయ పార్టీ మూడు రాష్ట్రాల్లో స్పష్టమైన ఆధిక్యతను సాధించడం చూస్తే కాంగ్రెస్లోనూ.. రాబోయే కాలంలో ఏం జరుగుతుంది అనే అనుమానం వెంటాడుతోంది.

**ప్రభుత్వ వ్యతిరేకతపై ఆధారపడ్డ బి ఆర్ ఎస్**

రాబోయే కాలంలో ప్రాంతీయ పార్టీగా ప్రజలు తమకు పట్టం కడతారని బి ఆర్ ఎస్ భావిస్తోంది. తమిళనాడులో విజయ్ కొత్త ప్రాంతీయ పార్టీ విజయాన్ని గులాబీ పార్టీ నేతలు ఈ సందర్భంగా ఉదహరిస్తున్నారు. బెంగాల్లో, అస్సాంలో ఎస్ ఐ ఆర్ తో బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకుందని,బిజెపి గతంలో వలె సాంప్రదాయ పద్ధతిలో కాకుండా పూర్తి వ్యాపారాత్మక ధోరణిలో రాజకీయాలు చేస్తోందనే వాదనలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తోందని గులాబీ నేతలు భావిస్తున్నారు.జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ దెబ్బ తింటోందని,బిజెపికి తెలంగాణలో క్షేత్రస్థాయిలో అనుకున్నంత పట్టులేదని..ఇది తమకు భవిష్యత్తులో లాభాన్ని చేకూరుస్తుందని ఆ పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉంటే నియోజకవర్గాల పునర్విభజన / డిలిమిటేషన్ మరోసారి తెరపైకి రావచ్చని,అలాగే మహిళా బిల్లు కూడా రావచ్చని,తద్వారా భవిష్యత్తులో నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని, అప్పుడు రాజకీయ చిత్రం మారుతుందని పలువురు చెప్తుండగా.. అది జరగదని, ఇప్పుడున్న నియోజకవర్గాల్లోనే ఎన్నికలు జరుగుతాయని మరికొందరు కొట్టి పడేస్తున్నారు.ఏది ఏమైనా.. ప్రధాన పార్టీల నేతలు ఐదు రాష్ట్రాల ఫలితాలను ఎవరికి వారే తమకు అనుకూలంగా చెప్పుకోవడం ఆసక్తిని కలిగిస్తోంది.

# పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...** మరియు ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్స్ అవసరం ఉన్నచోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. రాత్రివేళ ల్లో భక్తులు నిద్ర చేయుటకు అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖను ఆదేశించారు.ఆలయ ప్రాంతా ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల న్నారు.వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల న్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని భావించి ముందస్తు చర్యలు తీసుకోవాల ని సూచించారు. దేవాలయం పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్ప్ సెంటర్, ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు, ప్రత్యేక స్థలాల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక టెంట్ ఏర్పాటు, మెట్ల దారి మార్గంలో లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. దీక్ష విరమణ, ప్రసాదాల కౌంటర్ ల వద్ద క్యూ లైన్ల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు తాగునీరు (చలి వేంద్రాలు), మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొండ పైన వైద్య సిబ్బందిని నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని, వడదెబ్బ నివారణకు గాను ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతూ, 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించామని తెలిపారు. జయంతి ఉత్సవ రోజుల్లో నిరంతరంగా 24 గంటల విద్యుత్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కోనేరు యందు ఎప్పటికప్పుడు నీరు నింపుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. దేవస్థానం పరిధిలో మరియు గుట్ట కింద గల వీధులలో పారిశుధ్య సిబ్బందిని అవసరం మేరకు కేటాయించి నిరంతరం శానిటేషన్ చేయాలని తెలిపారు. ఆయా విధులు కేటాయించిన అధికారులకు వసతులు కల్పించిన చోటే బస చేసి అప్పగించిన విధులను భాధ్యతగా నిర్వర్తించి జయంతి ఉత్సవాలు ఘనంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు, ఆలయ ఏవో అంజనా రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజా వంచన పాలన సాగుతుంది

**మొదటి పేజీ తరువాయి...**కూడా చేయడం లేదని కడుపు మండి రోడ్డు ఎక్కారన్నారు. నిన్నటి వరకు సోయి లేదు..పూడూరు లో రైతుల ధర్నాతో అధికారుల్లో చలనం వచ్చిందన్నారు. గతేడాది జగిత్యాలలో 4 లక్షల ధాన్యం సేకరణకు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారని, ఈ ఏడాది ఇప్పటివరకు 20 వేలు క్వింటాళ్ల ధాన్యం సేకరించారన్నారు. నిజామాబాద్‌లో 7లక్షల లక్ష్యం అయితే 4 లక్షలు కొనుగోలు చేశారని,వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లకు కనీసం ముందస్తు ప్రణాళిక లేదని, రైతులు రోడ్డు ఎక్కడానికి కారణం మీరు కాదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం పరిమితి పై ఆంక్షలు లేకుండా కొనుగోలు చేశారని, రెండు వారాలు గడుస్తున్న మొక్క జొన్న ఎక్కడికక్కడ నిల్వ ఉందని, గత ప్రభుత్వంతో పోలిక ఏమిటన్నారు. ఉన్నది మాట్లాడితే ఎందుకు ఉలిక్కి పడుతున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక కోసమే బిఆర్ఎస్‌లో చేరానని, ప్రజా పాలన నెపంతో ప్రజలను వంచిస్తుంటే, ప్రశ్నించే గొంతుకగా బిఆర్ఎస్ పార్టీ చేరాన న్నారు. ఆనాడు అయిన.. నేడు అయిన ప్రజల పక్షనా ప్రశ్నించే గొంతుకగా పోరాడుతానని, కొడిమ్యాల 20 కేంద్రాలు ఉంటే నాలుగు కేంద్రాల్లో మాత్రమే నాలుగు కేంద్రాల్లో మాత్రమే ప్రారంభించారని, విమర్శలతో సమస్య లు పరిష్కారం కావని, రైతుల కోసం ఏ విమర్శనైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులకు ధాన్యం సేకరణలో ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, తేమ శాతం తగ్గిపోయి బరువు తగ్గి పోవడానికి బాధ్యులు ఎవరని, తూకం వేసిన తర్వాత 24గంటల్లో అన్‌లోడ్ కావాలని ,క్వింటాల్ కు 200 చొప్పున ఎకరానికి 6000 నష్టపోతున్నారన్నారు.రాష్ట్రంలో ప్రజా పాలన కాదని,ప్రజా వంచన పాలన కొనసాగుతోందన్నారు.ఈ సమావేశంలో అయిల్నేని వెంకటే శ్వర రావు,శీలం ప్రవీణ్ కుమార్,దావా సురేష్,అయిల్నేని సాగర్ రావు,గాజుల రాజేందర్,కళ్లేపల్లి దుర్గయ్య, మాసర్తి రమేష్,ధర రమేష్ బాబు,నేహాల్, దేవేందర్ నాయక్ సామల రాజశేఖర్, పొట్టవతిని సతీష్,శీలం సురేందర్, నల్ల స్వామి, కే. వంశీ, చింతకింది నరేష్, మునీంద ర్ రెడ్డి, చెట్పల్లి సుధాకర్, శ్రీరాముల గంగాధర్, మహిపాల్, నక్క జీవన్, రాజు, పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...** జాప్యంకు గల కారణాలను నిర్వాహకులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గన్నీల కొరత లేదని, ప్రస్తుతానికి 60 వేల కృపాసిటీ స్టోరేజ్ ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత కార్మికులకు సంబంధించిన 38 గోడౌన్లను ఇవ్వాలని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు.జిల్లాలో హమలీల కొరత లారీ ట్రాన్స్పోర్ట్ కొరత ఉందని దృష్టికి వచ్చిందన్నారు.లారీల కొరత ఉన్నట్లయితే అందుబాటులో ఉన్న ట్రాక్టర్స్‌ను ఉపయోగించుకోవాల న్నారు.హమాలీల కొరత ఉంటే ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ఇబ్బందులు ఉంటే వేరే మిల్లులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని తగిన ముందస్తు ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, డిఎసీ జితేందర్ రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్, సంబంధితశాఖ జిల్లా స్థాయి అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, రెవెన్యూ,



పోలీస్,ట్రాన్స్పోర్ట్ అధికారులు,రైస్ మిల్లుల యజమానులు,ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు,రైతు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,సీఈవోలు, డిటిలు,ఏపిఎంలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ కార్డు పొందాలి



**చురకలు విలేకరి, రాయికల్,మే 5** : అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అన్నారు. మంగళవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులకు ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్, వివిధ పథకాల గురించి వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. అందులో భాగంగానే అర్హులైన కార్మికులకు నూతన లేబర్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలు, పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై వివరించారు. కార్మికులు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ , కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, రాకేష్, నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్, సురేష్,రాము,భూమేష్, మీసేవ నిర్వాహకులు వాసం రాజేందర్, ఎనగందుల లింగం గౌడ్, హరీష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మే 5** : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ బి. లత అన్నారు. మంగళవారం మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్, బండలింగాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రలని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ మేరకు సెంటర్లలో రైతులతో కలిసి మాట్లాడుతూఅకాల వర్షాల కారణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు వేగంవంతం చేయాలనీ సంబధిత అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలులో ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.హామీలీలా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని దానికి రైతులు సహకరించాలని అన్నారు. మ్యాచర్ వచ్చిన ధాన్యన్ని వెంటవెంటనే తూకం వేసి మిల్లులకు తరలించే విధంగా అధికారులు సెంటర్ల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నర్సింహా రావు,తహసీల్దార్ నీతా, ఆర్ఐ ఉమేష్,రైతులు తదితరులున్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5** : కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. జిల్లా లోని మల్యాల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని,రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో, జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చుడాలన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలన్నారు.రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మండల తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఇంటర్వ్యూ

చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 05 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయం లో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కు ఎంపిడిఓ వెంకట ప్రసాద్ మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 8 బ్యాంకులకు సంబంధించిన అధికారులు హాజరు కావలసి ఉండగా 4 బ్యాంకులకు సంబందించిన అధికారులు మాత్రమే పాల్గొ న్నారు 2025 -26 ఆర్థిక సంవత్సరం 20 యూనిట్లకు 6 టూ వీలర్స్ 3 త్రీవీలర్స్ 3 సోలార్ పంపు సీట్లకు 31 మంది దరఖాస్తు చేసుకోగా సంబంధిత బ్యాంక్ మేనేజర్లతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అందులో భాగంగా మంజూరైన 20 యూనిట్లకు గాను డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కొందరు, ఆదాయం సర్టిఫికెట్ లేకుండా కొందరు 50 సంవత్సరాలు పై బడిన వారు ఇంటర్వ్యూ లో



పాల్గొనడం జరిగిందని దీనికి సంబంధించిన అర్హులైన లబ్ధిదారులను సెలక్ట్ చేసి సంబంధించిన బ్యాంకులకు పంపించడం జరుగుతుందని ఎంపిడిఓ వెంకట్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ స్వామి,బ్యాంకు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఇసుక డంపులు సీజ్



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 5** : ధర్మపురి పట్టణంలోని గోదావరి నది తీరాన నిలువ చేసిన ఇసుక డంపులను ధర్మపురి తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరి తీరాన డంపులను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో ఎక్కడ ఇసుక డంపులు ఉన్న వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కరరావు జిపిఓ రాజశేఖర్ తదితరులున్నారు.

## కరీంనగర్ చోరీ కేసులో నిందితుల బైక్ ధర్మపురిలో ప్రత్యక్షం





**చురకలు విలేకరి, ధర్మపురి,మే 5** : ఇటీవల కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో నగలు దొంగలించిన దొంగల బైకులు ధర్మపురిలో ప్రత్యక్షమయ్యాయి. ధర్మపురి పట్టణంలోని పలు సీసీ కెమెరాలు కరీంనగర్ సిసిఎస్ సీఐ ప్రకాష్, ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి పరిశీలించారు. ధర్మపురి పట్టణంలో గోదావరి తీరాన గల ఇటుక బట్టీల సమీపంలో నిందితులు పల్సర్ ద్విచక్ర వాహనం టిఎస్ 09 ఎఫ్ జి 6876 నెంబర్ గల వాహనాన్ని వదిలి వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. బైక్ను క్లూస్ టీం సీఐ శ్రీధర్, కరీంనగర్ సిసిఎస్ సిఐ ప్రకాష్ లు క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. కేసు విచారణను వేగవంతం చేశారు. ధర్మపురికి రెండు ద్విచక్ర వాహనాల పై 5 వ్యక్తులు వచ్చినట్లు సిసి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లో, గ్రామాల్లో పోలీసులు పరిశీలిస్తున్నారు.

## పంటలకు కనీస మద్దతు ధర అందించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 5** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందించాలని సిపిఐ రాష్ట్ర . కమిటి సభ్యులు లెల్లెల బాలకృష్ణ అన్నారు. మంగళవారం ధర్మపురి పట్టణంలోని వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సిపిఐ నాయకులు, రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వ్యవసాయంలో రైతులు అరుగలం కష్టపడి పండించిన మామిడి, మొక్కజొన్న, వరి పంటలకు గిట్టుబాటు ధరలు లేక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాక, మార్కెట్లో దళారీలు రైతుల పాలిట శాపంగా మారారని ప్రభుత్వం నివెంటలే స్పందించి దళరీల దోపిడి నుండి రైతులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతూ ధర ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. లేని పక్షంలో జగిత్యాల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నిర్ణయం మేరకు మే 11న జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతు ఆందోళన కార్యక్రమానికి చేపడుతున్నామని, జిల్లా వ్యాప్తంగా రైతుల పెద్ద సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కలమడుగు గంగయ్య, పిట్టల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి, లాభదాయక పంటలపై దృష్టి సారించాలి

**-ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు**
**-ఆయిల్ పామ్ సాగును విస్తరించాలి**
**-రైతులకు భారీ సబ్సిడీలు వరి సాగు పెరుగుదల ఆందోళనకరం -ప్రత్యామ్నాయ పంటలే మార్గం**
**-ఎలిగేడు మండలంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (ఎలిగేడు),పెద్దపల్లి జిల్లా మే 5 :** రైతులు పంట మార్పిడి చేసి లాభదాయక పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు సూచించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎలిగేడు మండలంలో మంగళవారం నిర్వహించిన రైతువారోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రామణరావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామణరావు మాట్లాడుతూ తన చిన్ననాటిరోజుల్లో ఎలిగేడు మండలంలో కాలువనీరు అందుబాటులో లేకపోయే దని గుర్తుచేశారు.అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ నాయకత్వంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగి కాలువల ద్వారా రైతులకు నీరు అందించబడిందన్నారు. మొదటి దశలో అప్పటి కరీంనగర్ జిల్లాలో 5.4లక్షల ఎకరాలకు నీరు అందించగా,అందులో 1.4లక్షల ఎకరాలు పెద్దపల్లిలోనే ఉన్నాయని తెలిపారు.2014 తర్వాత శ్రీరాంసాగర్ కాలువలను నిర్లక్ష్యం చేసి ఇతర ప్రాజెక్టులపై దృష్టి సారించడం వల్ల ఈ ప్రాంత రైతులకు నష్టం జరిగిందని విమర్శించారు.గతంలో పెసర్లు, జొన్నలు,కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు.ఇది రైతులకు లాభదా యకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు.రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని,భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని,పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు.మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. వచ్చే ఏడాది ఎలిగేడు మండలంలో కనీసం వెయ్యి ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, మొదటి నాలుగేళ్లపాటు ఎకరానికి సుమారు రూ.52 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నామని పేర్కొన్నారు.అంతర్ పంటలు పూర్తి మద్దతు ఉంటుందని, ఐదేళ్ల క్రితం రూ.14 వేలుగా ఉన్న ఆయిల్ పామ్ ధర ప్రస్తుతం రూ.23 వేల వరకు పెరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ధరలు పెరుగు తాయని,దేశంలో నూనెలకు దిగుమతు లపై ఆధారపడుతున్నందున ఆయిల్ పామ్‌కు మంచి మార్కెట్ ఉందన్నారు. శ్రీరాంపూర్ ప్రాంతంలో కొత్త ఫ్యాక్టరీ రాబోతుండడంతో మార్కెటింగ్ సమస్యలు ఉండవని తెలిపారు.పెద్దపల్లి జిల్లా రైతులు సంపన్న రైతులుగా పేరొందినందున ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని సూచించారు. అదే విధంగా వరి సాగు రోజురోజుకీ పెరుగుతున్నదని, నాలుగేళ్లతో పోలిస్తే ప్రస్తుతం రోజుకు ఏడు రెట్లు ఎక్కువ వరి కొనుగోలు చేస్తున్నప్పటికీ ఇంకా అధికంగా మార్కెట్‌కు వస్తున్నదని తెలిపారు. అధిక ఉత్పత్తి రైతులకు లాభదాయకం కాదని హెచ్చరించారు. వడగండ్ల వానలు పెరుగుతున్న నేపథ్యంలో పంటనష్టాలను తగ్గించేందుకు రబీ సీజన్‌ను 7 నుంచి 10 రోజులు ముందుకు మార్చేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ యాకన్న, ప్రజాప్రతినిధులు, రైతులు,తదితరులు ,పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 5 :** ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం మంథని మండలంలోని కన్నాల గ్రామ అభివృద్ధికై ఐటి పరిశ్రమల శాఖామంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సి ఆర్ ఆర్ ఎస్ సి సబ్ ప్లాన్ కింద పది లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు కన్నాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ కన్నాల గ్రామాభివృద్ధికి ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఎన లేని కృషి చేస్తున్నారని కొనియాడారు ఎస్సీ సబ్ ప్లాన్ కింద పది లక్షల రూపాయలు కన్నాల ఎక్స్ రోడ్డు నుండి వెంకటేశ్వర దేవాలయం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం మల్లెపల్లి కన్నాల లింక్ రోడ్డు నిర్మాణం కన్నాల ఎక్స్ రోడ్డు వద్ద బస్టాప్ మంజూరు చేసినందుకు ఎంతో రుణపడి ఉంటా మని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముసుకుల సురేందర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ ముసుగుల ప్రశాంత్ రెడ్డి మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్ మాజీ వార్డు సభ్యులు కావటి సందీప్ పోయిల శేఖర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావటి సమ్మయ్య రమణారెడ్డి రంజిత్ సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి కొండా లచ్చయ్య తదిపాల్గొన్నారు.

# మే 15లోగా సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలి

**-కలెక్టర్ రాహుల్ శర్మ**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 05 :** కాళేశ్వరంలో త్వరలో ప్రారంభం కానున్న సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను మే 15వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు కీలక సూచనలు చేశారు.సౌకర్యాలు భక్తుల కోసం చలువ పందిళ్లు, దుస్తులు మార్చుకునే గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు,సురక్షిత మంచినీటి వసతి కల్పించాలి.రవాణా,భద్రత హెలిప్యాడ్ నుండి ఘాట్ వరకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలి.రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి.దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలను అందుబాటులో ఉంచాలి.పారిశుధ్యం, వ్యర్థాల తరలింపుకు ట్రాక్టర్లను, బ్లీచింగ్‌ను సిద్ధంగా ఉంచాలని డీపీఓను ఆదేశించారు.వైద్యం,రక్షణ పుష్కర ఘాట్ల వద్ద మెడికల్ క్యాంపులు, రెస్క్యూ టీములను ఏర్పాటు చేయాలని సూచించారు.దేవాదాయ శాఖ హారతి, తెప్పోత్సవం కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని,ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వివిధ శాఖల ఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఆటోమేషన్, రోబోటిక్స్ కోర్సు ప్రారంభం

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 5 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం కొత్తగా ఆటోమేషన్, రోబోటిక్స్ అనే కొత్త కోర్సును ప్రారంభించారు. ఇప్పటికే కొనసాగుతున్న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈ ఈ ఈ) ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ (ఈఐఈ), మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సులతోపాటు ఈ కొత్త కోర్సు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాల్లో ఉత్తమ అవకాశాలను కల్పించనుంది. ప్రత్యేకంగా పదవ తరగతి పూర్తి చేసిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతికవిద్యను అందిస్తూ ఉద్యోగ అవకాశాలు అందించే లా ఈ కోర్సు దోహదపడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ దేవేందర్ తెలిపారు.ఈ కోర్సు భవిష్యత్తులో అత్యంత కీలకంగా మారనుందన్నారు.విద్యార్థులు ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలను పొందవచ్చు అన్నారు.ఇంటర్‌లో చేరలేని లేదా తక్కువ ఖర్చుతో టెక్నికల్ విద్య కోరుకునే విద్యార్థులు ఈ డిప్లమా కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ దేవేందర్ కోరారు.

# 23వ వార్డులో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 5 :** బెల్లంపల్లి పట్టణంలోని 23వ వార్డులో ప్రజలకు ఆధార్ ఇబ్బందులు పరిష్కరించే దిశగా స్థానిక కౌన్సిలర్ జంగం కల్పన ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ల వివరాలను అప్డేట్ చేసుకునేలా బస్తీలో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఆధార్ కార్డు లేని వారు కొత్తగా నమోదు చేసుకోవాలని జంగం కల్పన కోరుతున్నారు. ఆధార్ సేవలను వినియోగంలోకి తేవడం పట్ల స్థానికులు కౌన్సిలర్ జంగం కల్పనను బస్తీ ప్రజలు అభినందిస్తున్నారు.

# యూరియాను సమతుల్యంగా వినియోగించాలి

**-అంకుశం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్త కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 5 :** రైతులు యూరియాను సమతుల్యతతో వినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. మహేష్ సూచించారు. మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని అంకుశం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ .మహేష్ పాల్గొని రైతులకు యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. మార్కెట్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని సన్న బియ్యం రకాలైన ఆర్ఎన్ఆర్ 15048, కే ఎన్ ఎం 1638, బిపిటి 5204, వరంగల్ 44, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి వరి రకాలను రైతులు సాగు చేయాలని సూచించారు. పంటల విభిన్న కరణ వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకుశం గ్రామ సర్పంచ్ బొంతల అరుణ, ఉప సర్పంచ్ కొప్పుల భానుచందర్, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి తో పాటు గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

# వాచ్ మెన్ పోస్ట్‌లకు అవకాశం

**చురకలు ప్రతినిధి, ఇబ్రహింపట్నం,మే 5 :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందుగల గర్ల్స్ హాస్టల్లో ఖాళీగా ఉన్న వాచ్ మెన్ పోస్ట్ కొరకు అభ్యర్థులు ఈనెల 07 తేదీ లోగా అప్లై చేసుకోవలని ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. అర్హులైన వారు అప్లికేషన్ ను మోడల్ స్కూల్, గర్ల్స్ హాస్టల్ నందు స్వీకరించబడునని, అభ్యర్థులు 10వ తరగతి పాస్ అయి ఉండి వయసు 18 నుంచి 45 మధ్యన ఉండవలెననీ, మగవారైతే వయసు 55 పైన ఉండాలని ఎంఇఓ తెలిపారు.

# ముస్తాబాద్‌లో బీజేపీ జోష్ - మోదీ సభకు కార్యాచరణ ఖరారు



**చురకలు, విలేఖరి, ముస్తాబాద్,మే 05 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 10వ తేదీన సికింద్రాబాద్ పరడే గ్రౌండ్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల స్థాయి విస్తృత సన్నాహక సమావేశం జరిగింది.మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, కరెడ్ల మల్లారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తెలంగాణ అభివృద్ధికి రూ.7,800 కోట్లకుపైగా విలువైన పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించారని తెలిపారు. సికింద్రాబాద్‌లో జరగనున్న ఈ భారీ బహిరంగసభ రాష్ట్ర రాజకీయాలలో కీలక మలుపు కావాలని వారు పేర్కొన్నారు.తదనంతరం వివేకానంద ప్రధాన కూడలి వద్ద అస్సాం,పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ విజయాన్ని పురస్కరించుకుని బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు .సర్పంచ్‌లు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,మెంగని శ్రీనివాస్,ఉప సర్పంచ్‌లు కోలా కృష్ణ,దగ్గు నవీన్, కొదాడి రాజు,మార్కంటి వినోద్,మండల ప్రధాన కార్యదర్శులు గోపి మహేశ్వరి, మండల ఉపాధ్యక్షులు తిరుపతి, మహేష్, ప్రశాంత్, మల్లేశం, మీసా స్వామి, మహేందర్, రమేశ్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, సత్యం రెడ్డి, బట్టు దీపతో పాటు శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు మరియు బీజేపీ శ్రేణులు హాజరయ్యారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 05 :** రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా జిల్లా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రాణాంతకమని, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దాని నుండి రక్షించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.నీటి వినియోగం, డీహైడ్రేషన్ బారిన పడకుండా రోజుకు కనీసం 12-15 గ్లాసులనీరు తాగాలి. మజ్జిగ,కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలి.ఎండలో ప్రయాణాలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. అత్యవసరమైతే తలకు టోపీ,కాటన్ గుడ్డ,సన్‌గ్లాసెస్ ధరించాలి.ఆహార నియమాలు : మితంగా భోజనం చేయాలి.పుచ్చకాయ,కీరదోస వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలి.కారం,మసాలాలు, ఆల్కహాల్, కార్బొనేటెడ్ పానీయాలకు దూరంగా ఉండాలి.చిన్నారులు, వృద్ధులు,గర్భిణీలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు (గుండె, కిడ్నీ సమస్యలు) ఉన్నవారు ఎండ పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలి.వడదెబ్బ లక్షణాలు - తక్షణచర్యలు కోసం జ్వరం, తలనొప్పి,వాంతులు,స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే బాధితుడిని వెంటనే చల్లని ప్రదేశానికి చేర్చి,తక్షణ వైద్య సహాయం అందించాలని కలెక్టర్ తెలిపారు."ప్రజల సౌకర్యార్థం అంగన్‌వాడీలు, పాఠశాలలు,గ్రామ పంచాయతీ ల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాం.ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు.

# పిఎసిఎస్ పదవి బాధ్యతలు స్వీకరించిన పాలక వర్గం



**చురకలు విలేఖరి వీణవంక మే 05 :** వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి,పాలకవర్గ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మా పదవి కాలం ముగిసిన తర్వాత ఎన్నికలు జరిగే వరకు పాలకవర్గాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరిన ప్రత్యేక అధికారులు నియమించడం జరిగింది. దాని సవాలు చేస్తూ కోర్టులో కేసు వేయగా కోర్టు తీర్పు పాలకవర్గాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందని పాలకవర్గం తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. సీఈవో ప్రకాష్ రెడ్డి,పాలకవర్గం సిబ్బంది పాల్గొన్నారు.

# అదుపుతప్పి కారు బోల్తా.....ఒకరి మృతి



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 5 :** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బోయపల్లి బోర్డు వద్ద సోమవారం రాత్రి ఎం.హెచ్.34 ఏ ఎం 5702 నెంబర్ గల కారు టైరు పేలి అదుపుతప్పి బోల్తా పడడంతో మహారాష్ట్ర లోని చంద్రాపూర్ కు చెందిన అంబాడే దినేష్ అంబాడే (19) అనే వ్యక్తి మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై ప్రసాద్ తెలిపారు. సోమవారం మృతుడు అతని స్నేహితులు రెబవల్ రమేష్, రెబవల్ మహంకాళి, రెబవల్ సునీత లను తీసుకొని మంచిర్యాలలో ఫంక్షన్‌కు రాత్రి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో మృతుని స్నేహితులకు గాయాలైనట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

### డివిజన్ టీఎన్జీవో

# అధ్యక్షునిగా నూకల శంకర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 5 :** మంథని టీఎన్జీవో నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. మంథని లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎనుకున్నారు. మంథని డివిజన్ టీఎన్జీవో అధ్యక్షునిగా నూకల శంకర్ ( జీ పీ ఓ),, కార్యదర్శిగా నడిపల్లి పవన్ కుమార్ (పంచాయత్ సెక్రటరీ) , కోశాధికారిగా ఎడవల్లి అనిల్ రెడ్డి(ఆర్ ఐ) , మిగతా హోదాలలో అరవింద్(ఏ ఇ ఓ), జీవన్ (వార్డెన్), రాజశేఖర చారి ( సర్వేయర్), అరుణ (ఎస్ ఏ), రాములు, పోషం, బాబా, మహిత, రాజేష్, రాజు, మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్, రాకేష్, శ్రీ సాయి వంశీ కృష్ణ, రాజయ్య, శ్యామ్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ గారు మాట్లాడుతూ టిఎన్జీఓ మంథని శాఖ ఏకగ్రీవంగా ఎన్నికవడం సంతోషంగా ఉందని, ఉద్యోగులు సంఘాలకు బాసటగా నిలవాలని, టిఎన్జీఓ సంఘం ప్రతి ఉద్యోగి పట్ల బాధ్యతగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని, ఎన్నికైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. మంథని అధ్యక్షులుగా ఎన్నికైన నూకల శంకర్ మాట్లాడుతూ మంథని శాఖ పరిధిలోని ఏ ఉద్యోగి సమస్యతో వచ్చినా భాధ్యత తీసుకుంటా అని , తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించే ప్రయత్నం తన సాయశక్తుల చేస్తానని తెలిపారు. జిల్లా సంఘం నాయకులు సందీప్ రెడ్డి, పవన్ కుమార్, ప్రేమ్ సాగర్, సాదిక్ పాల్గొన్నారు.

# నిర్మల్ సబ్ డిఎస్పీనీ కలిసిన స్టాఫ్ రిపోర్టర్



**చురకలు ప్రతినిధి, నిర్మల్, మే,05 :** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్మల్ సబ్ డివిజన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీ పి శ్రీనివాస్ ను మంగళవారం జిల్లా చురకలు స్టాఫ్‌రిపోర్టర్ విజయ్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. జిల్లా యంత్రాంగం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.

# తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 5 :** బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలిపాక రాజేందర్ కుటుంబ సభ్యులు మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద భవన నిర్మాణ కూలీలకు, ఆటో డ్రైవర్లకు, చిరు వ్యాపారస్తులకు, బాటసారులకు ఉచితంగా అంబలి పంపిణీ చేశారు. దాతల సహకారంతో 41వ రోజు అంబలి పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు ముత్య వెంకటరాజం,భోగ శ్రీనివాస్, గరిగే రాజకుమార్,ఎం.సారయ్య,కందుల శ్రీనివాస్,సత్తయ్యలు పాల్గొన్నారు.

# పంటల మార్పిడిపై అవగాహన



**చురకలు ప్రతినిధి,మంచిర్యాల, మే 5 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యాన, వ్యవసాయ శాఖ రైతు వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ అతిథిగా హాజరై మాట్లాడారు. పంటల మార్పిడి, ఎరువుల వినియోగం, సేంద్రీయ వ్యవసాయం పై రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ అధికారి అర్చన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. రైతులు ఉద్యాన పంటల సాగుపై అడిగిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏ డి ఏ రాజ నరేందర్, ఎంపీడీవో మహేందర్, డివిజన్ వ్యవసాయ అధికారులు ప్రేమ్ కుమార్, సుష్మ, వీరన్న, సృజన, యమున, విస్తరణ అధికారులు తిరుపతి, అరుణ్, హెచ్ ఈ ఓ శ్వేత, మ్యాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మపట్నాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**చురకలు విలేకరి,బీర్పూర్,మే 5 :** సారంగాపూర్ మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ఎల్లమ్మ పట్నాల వేడుకల్లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు వారిని సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తేలు రాజు,సాగి సత్యంరావు,శ్రీను,దుర్గయ్య, చిరంజీవరావు, ప్రేమానందం, చంద్రారెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగల దోపిడికి ధర్మపురిలో లింకులు

**-ధర్మపురి నుంచే దుండుగుల స్కెచ్**
**-24 గంటలుగా గాలింపు చేపడుతున్న పోలీసులు**
**-ధర్మపురిలో దండుగుల బైక్లు, ఇతర సామాగ్రి లభ్యం**
**-పట్టణంలోని సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న సిబ్బంది**

**చురకలు విలేకరి,ధర్మపురి,మే 5 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పిఎంజె జ్యువెల్లరీ దుకాణంలో నగల దోపిడికి ధర్మపురి పట్టణం నుంచే స్కెచ్ వేసినట్లు తెలుస్తుంది. మంగళవారం ధర్మపురి పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు వివిధ వీధుల్లోని సిసి కెమెరాలను కరీంనగర్ రూరల్ డిఎస్పీ విజయ్



కుమార్, సీఐలు రాంనర్సింహారెడ్డి, బిల్లా కోటేశ్వర్, ప్రకాష్, శ్రీనివాస్ లు బృందాలు ఏర్పడి క్షుణ్ణంగా పరిశీలించడంతో దోపిడికి ముందే ఆరుగురు వ్యక్తులకు ధర్మపురి పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో బస చేసినట్లు వెల్లడైంది. కరీంనగర్ నగల దోపిడి కేసు రాష్ట్ర స్థాయి సంచలనంగా మారడంతో పోలీసులు సవాల్ గా తీసుకొని దుండుగుల పట్టుకునేందుకు అన్ని అధారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దోపిడికి దుండగులు ఆరుగురు వ్యక్తులు పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో బస చేసి పిఎంజె జ్యువెల్లరీ షాప్లో దొంగతనానికి స్కెచ్ వేసి, దొంగతనం చేసిన వారు తిరిగి ధర్మపురి పట్టణానికి చేరుకొని ఇక్కడే బస చేసినట్లు తెలిసింది. అయితే దుండగుల్లో ఇద్దరు వ్యక్తులు గోదావరి ఓడ్డు ప్రాంతంలో దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ బైక్, హెల్మెట్ను అక్కడే వదిలేసి పరారైనట్లు తెలిసింది. పోలీసులు సిసి కెమెరాలను పరిశీలించి, మంగళవారం డాగ్ స్క్వాడ్స్, క్లూస్ టీంలతో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టిన పలు ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన నగల దోపిడి కేసు దుండగులను పట్టుకోవడానికి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.



# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

**-ప్రధాని మోడీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి**
**-పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్లకు సరఫరా చేసి రైతులు అదనపు ఆదాయం పొందాలి**
**-ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుంది**
**-గంభీరావుపేటలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో శంకుస్థాపన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 05 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ తో కలిసి భూమి పూజ చేశారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి నియోజకవర్గం లోని 11 ప్రాంతాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం మొత్తం తీసుకోవాలని కోరారు. రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచన ను రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకర మైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చ కుండా బయో గ్యాస్ ప్లాంట్లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యా నవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించినప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగ స్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, డీఎస్పీ నాగేంద్రాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచ్ మల్లుగారి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అధిక యూరియాని తగ్గించాలి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మే 5 :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వా విద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ కుమార్,డాక్టర్ రాకేష్,డాక్టర్ రవళి పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అధిక యూరియా వాడకంని తగ్గించాలి,అవసరానికి మించి పురుగుమందు వాడటం వల్ల జరిగే నష్టాలని రైతులకి క్షుణ్ణంగా వివరించారు. అలాగే విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వివిధ వరి రకాల వంగడాల గురించి వివరించి వాటి యొక్క లాభాలను రైతులకి తెలియజేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ) ఏ.స్రవంతి,గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రశాంత్ రెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ మధుకర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కోరుట్లలో అడ్వకేట్పై దాడి కేసులో నలుగురికి రిమాండ్




**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 05 :** గత నెల ఏప్రిల్ 24వ తేదీ రాత్రి కోరుట్ల పట్టణంలో అడ్వకేట్ గంగుల సత్యార్థ ప్రకాష్ పై గుర్తుతెలియని దుండగులు దాడి చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా మంగళవారం ఆ దాడికి సంబంధించిన నలుగురు వ్యక్తులను పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.అనంతరం వారిని సంబంధిత కోర్టులో హాజరుపరిచి,14 రోజుల రిమాండ్కు జైలుకు తరలించారు.రిమాండ్కు ఖైరీ లత అరికొప్పుల శేఖర్ మాగాని మహేందర్ కుంచపు వెంకటేష్ ఏద్యని ఇంకా ఈ కేసుకు సంబంధించిన మరొక ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు.వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## హుజురాబాద్ మండలంలో...మూడు గ్రామాల్లో అకాల వర్షం.. తడిసిన ధాన్యం..



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 5 :** హుజురాబాద్ మండలంలోని సింగాపురం, సిరిసపల్లి, చెల్పూరు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. ఇప్పటికే వరి కోతలు చేసి కల్లాల వద్ద రైతులు ధాన్యం ఆరబోయడంతో పాటు నిల్వ చేశారు. అయితే అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయింది. రైతులు అకాల వర్షానికి నష్టపోయారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థి చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేసే అధికారులను అభినందిస్తాం
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతిభ చూపిన జిల్లా అధికారులకు అభినందనలు
-డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క
-గంభీరావుపేట లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం
-హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 05 :** ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని డిప్యూటీ సీఎం,విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రానికి డిప్యూటీ సీఎం,విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత & వస్త్ర పరిశ్రమ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం శాసన వ్యవహారాల శాఖలమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రవాణా,బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్,వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం మంగళ వారం హాజరు కాగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే పుష్ప గుచ్చం అందించి..స్వాగతం పలికారు.జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ,చొప్పదండి నియోజకవర్గాల లో వినియోగదారులకు మరింత మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు కీలక నిర్ణయం తీసుకుంటూ, మొత్తం రూ.30.05 కోట్ల అంచనా వ్యయంతో ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక , ఇంధన శాఖ మంత్రి వర్యులు శ్రీభట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా 10 నూతన 33/11ఖ.ఎ విద్యుత్ ఉపకేంద్రముల శంకుస్థాపన,ఒక ఉపకేంద్రం ప్రారంభోత్సవం చేశారు.ఈ సబ్‌స్టేషన్ల ద్వారా సుమారు 25,785 మంది వినియోగదారులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు.99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి ఒక్కో శాఖ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఆదేశించారు.లారీల కొరతను సాకుగా చూపి ధాన్యం రవాణాను ఆపవద్దని, అవసరమైతే గ్రామాల్లో అందుబాటులో ఉండే ట్రాక్టర్లను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించారు. నిబంధనల కంటే రైతుల సంక్షేమమే ముఖ్యమని, దీనిపై తక్షణమే నివేదిక రూపొందించి పంపాలని కలెక్టర్‌ను ఆదేశించారు.పంట ఉత్పత్తుల కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని ఆదేశించారు.జూన్ 15 కల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో మైనర్ రిపేర్లు, తాగునీరు, రన్నింగ్ వాటర్ సౌకర్యాలు పూర్తి కావాలని గడువు విధించారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిధుల కొరత లేదని, పెండింగ్‌లో ఉన్న డైట్ ఛార్జీలను ఇప్పటికే క్రమబద్ధీకరించామని ,ఇకపై ప్రతినెలా బిల్లులు చెల్లిస్తామ న్నారు.అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా అధికారులు నిత్యం సందర్శించాలని, అక్కడ భోజనం నాణ్యత చూడాలని సూచించారు.

**సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యేక దృష్టి**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ప్రత్యేక దృష్టి పెట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. సిరిసిల్ల నేతన్నల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి రాగానే రూ. 300 కోట్ల బకాయిలను విడుదల చేశామని గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూ. 2 వరకు తగ్గించేలా ఎన్‌పీడీసీఎల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి వారం బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ముందు ఉన్న సందర్భంగా జిల్లా అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. రాష్ట్రంలో మొత్తం కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, కోటి ఆరు లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.ఎన్ని సబ్ స్టేషన్లు కావాలన్న ఇస్తామని, ఎక్కడా లో ఓల్టేజ్ సమస్య రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్న అధికారులను అభినందిస్తామని తెలిపారు. ఉద్యోగుల అందరికీ ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 వేల కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఇతర బకాయిలు చెల్లిస్తున్నామని తెలిపారు. జిల్లా యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేసే అధికారులకు తప్పని సరిగా గుర్తించి ప్రభుత్వం ఆవార్డులు, రివార్డులు ఇస్తుందన్నారు. పని చేయని అధికారుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు.

**జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచాలి**

**తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..**

జిల్లాను అన్ని రంగాల్లో ముందు స్థానంలో ఉంచాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు.ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించాలని తెలిపారు. కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బంది రావద్దని స్పష్టం చేశారు.

**పూర్తి స్థాయిలో పరిష్కరించాలి..**

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ..**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కిందప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. చేనేత, వస్త్ర పరిశ్రమ కార్మికుల ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమకు పూర్తి మద్దతుగా ఉండాలని స్పష్టం చేశారు. భూ భారతి, సాదాబైనామా రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఎక్కడా సమస్య ఉండ వద్దని తెలిపారు.వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని, అందరి సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..**

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, బీడీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేస్తామని, మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి,ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఆర్డీఓలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లోకి వెళ్లే డ్రైనేజీ మురుగునీటిని పరిశీలించిన ఎంపీడీఓ



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, మే 05 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామం లో డ్రైనేజీ మురుగునీరు పంట పొలాల్లోకి వెళ్లడంతో రైతులు పంట నష్ట పోయి ఇబ్బందులు పడు తున్నవిషయం “చురకలు” దినపత్రికలో మంగళవారం వార్త ప్రచురణ కావడంతో స్పందించిన స్థానిక ఎంపీడీఓ వెంకటప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. డ్రైనేజీ నీరు పొలాల్లోకి చేరి పంట నష్టపోయే విషయాన్ని గమనించి పొలాల్లోకి మురుగు నీరు వెళ్లకుండా తాత్కాలికంగా ఇంకుడుగుంత త్రవ్వడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంకుడు గుంతతో శాశ్వత పరిష్కారం ఉండదని అట్టి డ్రైనేజీని మరికొంతదూరం పొడగించి నిర్మాణం చేస్తే శాశ్వత సమస్య పరిష్కారం ఉంటుందని రైతులు ఎంపీడిఓ కు విజ్ఞప్తి చేస్తూ త్వరిత్తగతినసమస్య పరిస్కారానికి చర్యలు తీసుకో వాలని కోరారు.సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

**చురకలు వార్తకు స్పందన**

## సాగులో శాస్త్రీయ పద్ధతులు అవలంభిస్తేనే ఆర్థిక పురోగతి



-రైతులకు సూచించిన మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**చురకలు ప్రతినిధి,మంచిర్యాల,మే 5 :** వ్యవసాయ విధానంలో శాస్త్రీయ పద్ధతులు అవలంబిస్తేనే దిగుబడులు అధికంగా సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనార్టీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 వ రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యాన పంటలు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానం కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించి కూరగాయలు, పప్పు ధాన్యాలు వంటి వ్యాపార వాణిజ్య పంటల మీద దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు సన్నరకం వడ్ల సాగుపై దృష్టి పెట్టడంతో పాటు ఆయిల్ ఫామ్ సాగు ద్వారా కూడా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని సూచించారు. పంటల సాగులో అవసరం మేరకే యూరియా, డీ ఏ పి ఎరువులను వాడాలని, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. పంటల సాగులో ఏమైనా సలహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లను అందజేశారు. అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులు భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహంలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని సోమనపల్లిలో తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను కలెక్టర్ సందర్శించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.